JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 31-10-2025

Medchal - Malkajgiri । Friday 31-10-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 154 । పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 154 । Pages : 8 । ₹: 5



విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com




## ఎంత కష్టం.. ఎంత నష్టం...

# రైతు కంట కన్నీరు




- కంది, అరటి, బొప్పాయి, వేరుశెనగ వంటి పంటలు భారీగా దెబ్బతిన్నాయి
- భారీ వర్షాలకు, ఈదురుగాలులకు వరిపంట దెబ్బతినింది
- కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు

జయభేరి, విజయవాడ, అక్టోబరు 30 :

ఆంధ్రప్రదేశ్ లో మొంథా తుపాను ప్రభావంతో పంటలు దెబ్బ తిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందకుండానే నాశనమయిపోయింది. 243 మండలాల్లో తీవ్ర పంటన నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంట నేలవాలింది. అరటి, బత్తాయి వంటి తోటలు పూర్తిగా ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. మిరప, పత్తి రైతులు నష్టపోయి కూడా ఆందోళన చెందుతున్నారు. కంది, అరటి, బొప్పాయి, వేరుశెనగ వంటి పంటలు భారీగా దెబ్బ తిన్నాయి. 22 రెండు జిల్లాల్లో మొంథా తుపానుతో భారీగా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ అన్ని జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాధమికంగా అంచనా వేశారు... వరి సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. భారీ వర్షాలకు, ఈదురుగాలులకు వరిపంట దెబ్బతినింది. డెల్టా ప్రాంతంలో సాగవుతున్న వరి నేలకొరిగింది. వరి ప్రస్తుతం కంకుల దశలో ఉంది. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తున్న దశలో భారీ వర్షం, గాలులకు పంట దెబ్బతినింది. మరో పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న

...మిగతాది 2 లో

# ఏకధాటిగా పడుతున్న వానలు



- 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీ వర్షాలకు ఇప్పటికే పలు నదులు, వాగులు వంకలు పొంగుతున్నాయి
- ప్రకాశం బ్యారేజి నుంచి వరద నీటిని దిగువకు విడుదల
- చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి.. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి

జయభేరి, విజయవాడ, అక్టోబరు 30 :

బంగాళాఖాతంలో ఏర్పడిన మొథా తుపాను ఆంధ్రప్రదేశ్‌లో సృష్టించిన అల్లకల్లోలం ఇంకా కొనసాగుతూనే ఉంది. తుపాను వాయుగుండంగా మారి తెలంగాణ వైపు వెళ్లిపోయినా వర్షాల ప్రభావం ఏ మాత్రం తగ్గలేదు. పలు జిల్లాల్లో వానలు దంచి కొడుతున్నాయి. అందుకే అప్రమత్తమైన అధికారులు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఫ్లాష్‌ఫ్లడ్‌కు అవకాశం ఉందని అంటున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, కృష్ణా, మచిలీపట్నం జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఇంకా 24 గంటల పాటు తుపాను ప్రభావం ఉంటుందని అంటున్నారు. జోరు వానలు, అకస్మాత్తుగా కుండపోత వర్షాలు పడతాయని హెచ్చరిస్తున్నారు. రిస్క్ తీసుకోవద్దని అధికారులు చెబుతున్నారు. అవసరం అయితే కానీ ఎవరూ బయటకు రావద్దని హితవు పలుకుతున్నారు. మత్స్యకారులు కూడా వేటకు వెళ్లొద్దని వార్నింగ్ ఇచ్చారు. తీవ్ర ప్రభావం ఇవాళ రేపు ఉంటుందని తర్వాత నార్మల్ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నారు. భారీ వర్షాలకు ఇప్పటికే పలు నదులు,

...మిగతాది 2 లో

# అజారుద్దీన్ మంత్రి కాకుండా బీజేపీ అడ్డుకుంటుంది



- అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

జయభేరి, హైదరాబాద్ :

అజారుద్దీన్ ను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకోకుండా బీజేపీ కుట్రలు చేస్తోంది. అజారుద్దీన్ దేశ క్రికెట్ జట్టుకు సుదీర్ఘ కాలం కెప్టెన్ గా వ్యవహరించారు. క్రికెట్ లో దేశానికి ఎంతో సేవ చేశారు. దేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన క్రీడాకారుల్లో అజారుద్దీన్ ఒకరు. అజారుద్దీన్ లాంటి విఖ్యాత క్రీడాకారుడికి మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తుంటే బీజేపీ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆరోపించారు. గురువారం అయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. భట్టి మాట్లాడుతూ.. అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ తెర వెనుక బంధం గురించి ఇప్పటికే కల్వకుంట్ల కవిత స్పష్టం చేసింది. వీరిద్దరి తెర

...మిగతాది 2 లో



# ప్రాణ నష్టం కలగడానికి వీల్లేదు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు.

- తుఫాన్ ప్రభావంపై అధికారులు అప్రమత్తంగా వుండాలి
- ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు
- వరి కోతల కాలంలో తుపాను కారణంగా అనుకోని ఉపద్రవం రైతుల్లో తీవ్ర ఆవేదన
- వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు అయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ.. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి అధికారులకు సూచనలిచ్చారు. అధికారుల సెలవులను రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు అందించాలని చెప్పారు. నివేదికలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణలో పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు పరిస్థితులను వివరిస్తూ అవసరమైన సూచనలు చేయాలన్నారు. వరి కోతల కాలంలో తుపాను కారణంగా అనుకోని ఉపద్రవం రైతుల్లో తీవ్ర ఆవేదన మిగుల్చుతుందని, ఇలాంటి సందర్భాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని, పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయక చర్యలను ఎలాంటి లోటు లేకుండా, ఎక్కడా ప్రాణ నష్టం జరక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను మళ్లించాలని, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద పరిస్థితిపై స్థానికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు.




# కాలం చెల్లిపోతున్న కాంగ్రెస్ గ్యారంటీలు

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 30 :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంలో ఐదు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పి ఇక్కడ కూడా అవే హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన రోజే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. తర్వాత రూ. రెండు లక్షల రుణమాఫీని అమలు చేశారు. దానిపైనా విమర్శలు ఉన్నాయి. ఇక ఎలాంటి గ్యారంటీని అమలు చేయలేదు. సమీప కాలంలో అమలు చేస్తామని కూడా చెప్పలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో

...మిగతాది 2 లో

# మీ త్యాగాలు దేశం ఎన్నటికీ మరువ వద్దు



2 లో

- దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు వెన్నెముక ఎన్‌డిఆర్ ఎఫ్
- కొత్త రకాల విపత్తులను ఎదుర్కొనడానికి ఎన్డీఆర్ఎఫ్ సిద్ధమైంది
- మీ ధైర్యం , అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తి
- ఈ ఒక్క ఏడాదిలోనే 1600 మంది ప్రాణాలను కాపాడారు
- 38 వేల మందిని సురక్షితంగా తరలించారు
- న్యూఢిల్లీలో ఎన్‌డిఆర్‌ఎఫ్ అమరవీరుల సంస్మరణ సభ కు హాజరై ప్రసంగించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

మొదటిపేజీ తరువాయి

## త్యాగాలు దేశం ఎన్నటికీ మరువ వద్దు

దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు ఎన్‌డిఆర్‌ఎఫ్ వెన్నెముక వంటిదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అటవీ అగ్నిప్రమాదాలు, పర్వత రక్షణ చర్యలు, సీబీఆర్ఎన్ వంటి కొత్త రకాల విపత్తులను ఎదుర్కొనడానికి ఎన్డీఆర్ఎఫ్ సిద్ధమైందని చెప్పారు. విపత్తు గురైన ప్రజలను కాపాడేందుకు ప్రాణాలు కోల్పోయిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది త్యాగాలు దేశం ఎన్నటికీ మరువదన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ధైర్యం, అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. గురువారం న్యూఢిల్లీలో ఎన్‌డిఆర్‌ఎఫ్ అమరవీరుల సంస్మరణ సభకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సంస్థ మెంబర్ సెక్రటరీ రాజేంద్ర సింగ్, సభ్యులు రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ అటా హుస్నేన్, డీజీ పీయూష్ ఆనంద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారితో కలిసి ఫొటో దిగారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.

దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎన్డీఆర్ఎఫ్ అమరవీరులకు ఘన నివాళి అర్పించడం ద్వారా వారి సేవలను, త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన సమయమిది. ఈ స్మారక చిహ్నం కేవలం రాతి నిర్మాణం కాదు, మన ఎన్డీఆర్ఎఫ్ సైనిక దళాలు, రాష్ట్ర పోలీస్ బలగాల వీరత్వం, నిబద్ధత, అచంచల కర్తవ్య భావానికి ప్రతీక. ఈ రోజు దేశ సేవలో తమ వారిని కోల్పోయిన కుటుంబాల మధ్య ఉండటం నాకు గర్వం మరియు గౌరవంగా ఉంది. నేను మీ అందరికీ వందనాలు తెలియజేస్తూ, దేశం ఎల్లప్పుడూ వారి త్యాగాన్ని స్మరించుకుంటుందని, వారి ధైర్యం మరియు అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని హామీ ఇస్తున్నా. మన పోలీస్ బలగాలు, అందులో అర్ధసైనిక దళాలు, రాష్ట్ర పోలీస్ దళాలు, దేశ భద్రత, శాంతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వారి ధైర్యం మరియు త్యాగం వల్లే మనం సరిహద్దులను రక్షించగలుగుతున్నాము, అంతర్గత భద్రతను కాపాడగలుగుతున్నాము, ఉగ్రవాదం, నక్సలిజం వంటి ప్రమాదాలను ఎదుర్కొనగలుగుతున్నాము. ఎన్‌డిఆర్‌ఎఫ్ మన దేశ విపత్తు నిర్వహణ వ్యవస్థకు వెన్నెముక వంటిది. ఈ ఎన్డీఆర్ఎఫ్ చూపుతున్న క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, త్యాగభావం ప్రపంచస్థాయి ప్రశంసనీయమైనది. ఏ విపత్తు వచ్చినా, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు సిద్ధంగా ఉండటం గొప్ప విషయం.

## కాలం చెల్లిపోతున్న.. గ్యారంటీలు

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 'గ్యారంటీలు' హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 025 అక్టోబర్ నాటికి, ఈ హామీల్లో కీలకమైనవి అమలు కావడం లేదు. బడ్జెట్ 2025 26లో రూ.56,084 కోట్లు ఈ గ్యారంటీలకు కేటాయించినప్పటికీ, పూర్తి అమలు లేకపోవడంపై BRS, BJPలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ మేనిఫెస్టో 'అభయ హస్తం'లో ప్రకటించిన గ్యారంటీల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఉన్నాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ లబ్దిదారులు ఎంత మంది ఉన్నారో ఇప్పటి వరకూ ప్రకటించలేదు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ.20,617 కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. మహిళలకు RTC బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల సహాయం చాలా కొద్ది మందికి ఇచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 నెలవారీ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఆ పథకం అమలు గురించి ఆలోచిండం లేదు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డు (రూ.5 లక్షలు), ఉద్యోగ శిక్షణకు రూ.4,000 స్టైపెండ్ అమలు కాలేదు చేయూత పథకం కింద సామాజిక పెన్షన్లు పేదలకు రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, మహిళలు, యువత వంటి విభాగాల్లో చాలా హామీలు మేనిఫెస్టోలో 'బంగారు తెలంగాణ'కు సంబంధించి, ముఖ్యంగా మహిళలు, పెళ్లి, బంగారం సహాయం వంటి 'బంగారుతల్లి' వంటి స్కీమ్‌లు ఉన్నాయి. పేద కుటుంబాల్లో కలిగిన బాలికలకు పెళ్లికి 10g బంగారం + రూ.1 లక్ష సహాయం ఇస్తామన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద SC/ST కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు. రెండేళ్లుఅవుతున్నా.. ఇప్పటికీ అమలు చేయడం లేదు. గ్యారంటీలతో పాటు ఇంకా చాలా హామీలు ఇచ్చారు. కళ్యాణమస్తు కింద.. తులం బంగారం ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. మహిళలకు ఇస్తామన్న రెండున్నర వేలు.. అలాగే ఆటోడ్రైవర్లకు సాయం వంటివి నేరుగా పేదలకు లింక్ అయి ఉన్నాయి. ఇతర పథకాల విషయంలో ఏమో కానీ వీటి అమలు కోసం.. వారు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల పాలన విజయవంతం అయిందని సంబరాలు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. కానీ ఇలాంటి కీలక పథకాల అమలు విషయం ఈ సంబరాల్లో కచ్చితంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

## ఏకధాటిగా పడుతున్న వానలు

వాగులు వంకలు పొంగుతున్నాయి. దీని కారణంగా రాష్ట్రంలోని పలు రిజర్వాయర్లు నిండుకుండలను తలపిస్తున్నాయి. పులిచింతల రిజర్వాయర్ కు వరద ఇన్ ఫ్లో 5లక్షల వరుకు చేరే అవకాశం ఉన్నందున ముందుగానే దిగువకు 4.9లక్షల క్యూసెక్కులు నుంచి 5.5 లక్షల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. దీని వలన ప్రకాశం బ్యారేజి నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తారు. తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ఇది మరింత తీవ్రంగా ఉంది. చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఇంకా చాలా గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. విద్యుత్ పునరుద్ధరణకు అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. వర్షాలు కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. చెరువులు వాగులు పొంగుతున్నాయి. ఒక్క నెల్లూరు జిల్లాలోనే వంద కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మిగతా జిల్లాల్లో కూడా తుపాను అంచనాలు వేయడంలో అధికారులు తలమునకలై ఉన్నారు. వర్షాలు లేని వరద ముంపు ఎక్కువగా లేని ప్రాంతాల్లో అంచనాలు షురూ చేశారు. తుపాను తీవ్రతను ముందుగానే అంచనా వేసిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2వేలకుపైగా శిబిరాలను ఏర్పాటు చేసింది. దాదాపు రెండు లక్షల మందిని అక్కడకు చేర్చింది. వారికి ఆహారం, పాతిక కేజీల బియ్యం, మూడు వేలరూపాయల నగదు, నిత్యావసర సరకులు ఇచ్చారు. వారం రోజులుగా వేటకు వెళ్లని కుటుంబాలకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, నగదు కూడా అందజేయనున్నారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో పెను ప్రమాదం నుంచి బయటపడ్డామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లేకుంటే భారీ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని పేర్కొన్నారు.

## రైతు కంట కన్నీరు

దశలో నష్టం వాటిల్లినట్లు అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంటపై ఆశలు వదులుకోనున్నారు. వేల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. పెట్టుబడి వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. . వర్షపు నీరు పొలాల్లోకి చేరడంతో పంట పూర్తిగా నాశనయినట్లేనని అన్నదాతలు విలపిస్తున్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఈదురుగాలులు కూడా బలంగా వీస్తాయని, గంటకు అరవై నుంచి డెబ్బయి కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నందును ఎవరూ వీలయినంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని, అలాగే ప్రయాణాలు కూడా వీలయినంత మేరకు మానుకోవాలని సూచించింది.ఈదురుగాలులు వీస్తూ... మొంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు పడుతున్నాయి. గాలుల తీవ్రత కూడా పెరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. తుపాన్ ప్రభావంతో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. ఆంధ్రప్రదేశ్ లోని 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చేంది. తొమ్మిది జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచనచేసిదం. 9శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వరకూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అరటి, కంది, బొప్పాయి, బత్తాయి వంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో అన్నదాతలు కోలుకోవడం కష్టమేనని అనిపిస్తుంది. ప్రభుత్వం పంట నష్టంపై అంచనాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించింది. అయినా ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం వీరి నష్టాన్ని ఏమాత్రం పూడ్చలేదన్నది మాత్రం వాస్తవం.

# తెలంగాణ కళాకారుల పరిస్థితి ఏంటి..!?

**మళ్లీ సర్పంచి జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లు వస్తున్నాయి కళాకారులు బిక్షగాలు అయిపోతార..!? కళ ను నమ్ముకున్న వాళ్ళు పేదరికంలో మునిగి పోవాల్సిందేనా!? శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి నేటి వరకు కళలు సాహిత్యాల సంపద అజరామమైనది. పల్లె జానపదం నుంచి నగరం వరకు పాట ప్రస్థానం కష్టజీవి చెమట చుక్కల నుంచి రాలిన రాగాల సరాగాల సంపద.**





కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

**జయభేరి, హైదరాబాద్ :**
తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ముందుండి నడిపింది పాట... తెలంగాణ ఉనికిని చరిత్రను ఇక్కడి పోరాట బిడ్డల ఆత్మస్థైర్యాన్ని ప్రాణ త్యాగాన్ని సాహిత్య రూపంలో అందించిన కవులు కళాకారులు ఎందరో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాట ప్రస్థానం ఒక భాగం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 550 కళాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రగతిని గొంతెత్తి పాడారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ సాంస్కృతిక శాఖ ఏర్పడిందే కానీ.. తెలంగాణ కళాకారుల వెతలు మాత్రం ఇప్పటికీ తీరడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కళాకారుల పరిస్థితిని పట్టించుకున్న నాధుడే లేదు... అసలు సాహిత్య సంపద కొదవలేని తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక శాఖలో ఇంకా గుర్తింపు పొందని కళాకారులు వేలమంది ఉన్నారు. రాష్ట్రంలో ఇద్దరు ముఖ్యమంత్రులు పరిపాలిస్తున్న ఇంతవరకు తెలంగాణ కళాకారుల జీవితాల్లో వాగ్దానలే కాని ఆచరణాత్మకంగా అభివృద్ధి చెందిన జీవితాలు కనిపించడం లేదు. కళలు అంటే ఒక జానపదమే కాదు ఒగ్గు కథ బాగోతం ఇలా సాహితీ సంస్కృతి సంపదను మూసుకు వస్తున్న ప్రతి ఒక్క కళాకారునికి దక్కాల్సిన గౌరవం ఇంకా దక్కడం లేదు. తెలంగాణ కళాకారులు రాష్ట్రం ఏర్పడ్డ దగ్గర నుంచి తమ జీవితాన్ని బాగు చేయండి బాబు అంటూ వారి గోస ను నాయకుల పాదాల ముందు పెట్టిన వారి గోస వినేవారు లేరు. తెలంగాణ సాంస్కృతిక శాఖలో కొంతమందికి బంగాళాలు, కార్లు కావలసినంత డబ్బు ఇంకా ఒక్క అడుగు ముందుకు వేస్తే శాసనసభలో సీట్లు...? వారే నా కళాకారులు? వారిని అభివృద్ధి పరిస్తే తెలంగాణ కళాకారులను మొత్తం అభివృద్ధి జరిగినట్టేనా? సాంస్కృతిక రంగం సంక్షోభంలో పడిపోయి తెలంగాణ కళాకారుల కోసం శాసనసభలో ఎవరైనా వినిపించారా? రవీంద్రభారతిలో ఒక ప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేసిన జానపద వృత్తి కళాకారులకు ఆదివాసి గిరిజన కళలకు ఇంకా చోటు దక్కడం లేదు. నిజానికి ఇలాంటి కళల కు దక్కాల్సిన అవార్డులు రివార్డులు కూడా అందడం లేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇక భాష సంస్కృతి సంస్థలతో సమావేశాలు ఎన్ని చేసినా ఏకాభిప్రాయానికి ఇంతవరకైతే రాలేకపోయాయి!? తెలంగాణ రాష్ట్రంలో దగాపడ్డ కళాకారులకు సరైన గుర్తింపు కూడా అవకాశం కూడా ఇంకా ప్రశ్నార్థకంగానే మారుతుంది!? ఎంతోమంది కళాకారులు సంగీతానికి సంబంధించి సాహిత్యానికి సంబంధించి గిరిజన సాంస్కృతిక కళలకు సంబంధించి ఎంతోమంది కళాకారులు రవీంద్ర భారతి మెట్లమీద పడిగాపులు కాస్తున్నారు. మా కళలను గుర్తించండి మా కళారూపాలను వెలికి తీయండి అంటూ తమ ఆవేదనను కనీసం పట్టించుకోండి అంటూ ప్రాధేయపడుతున్నారు.

నిజానికి సంగీతం సాహిత్యం సామాజిక విప్లవానికి జీవం పోస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిత్యం రవీంద్రభారతిలో ఎన్నో కళా సాహిత్య పీఠికలు నాటికలు నిత్యం రవీంద్రభారతిలో ఆడుతూ ఉండేవి. ఎంతోమంది అభిమానులు ప్రేక్షకులు సంగీత కళ పిపాసులు పాలన యంత్రాంగం మొత్తం అక్కడ ఓ పండగ వాతావరణంలా ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పరచుకున్న తర్వాత తెలుగు భాషను సంరక్షించుకునేంత వీలు లేకుండా నాయకులందరూ తమ తమ రాజకీయ ప్రయోజనాల కోసమే పరుగులు పెడుతున్న వైనం మనం ఇప్పుడు చూస్తున్నాం. తెలంగాణ రాజకీయ నాయకుల్లో ప్రభుత్వంలో జవాబుదారీతను లేక కళాకారుల పట్ల కనీసం దయ కరుణ ప్రేమ ఏవి కనపడకుండా వారిని అనాధలుగా మిగిలిస్తున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వెతలతో కొట్టుమిట్టాడుతున్నారు.

నిజానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కొన్ని ప్రకటనలు తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది. అయితే కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకున్న కాంగ్రెస్ తెలంగాణ లో అధికారం కోసం ఏడ పెడ వాగ్దానాలు ఇచ్చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ ఉచిత కరెంటు ఇలా పింఛను ఒంటరి మహిళలకు పింఛను ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు మంచిదే.. కానీ తెలంగాణ కళాకారులను మాత్రం రెండు ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర పాలసీని అవలంబిస్తూ ఇక్కడ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన విధంగానే మరి తెలంగాణ ఉద్యమంలో ప్రథమ పాత్ర పోషించి తెలంగాణ చరిత్రను తమ సాహిత్యంలో తమ గళాల్లో వినిపించిన కళాకారుల బతుకులు ఇంకా మారడం లేదు. పాటలు రాస్తూ పాడుతూ తెలంగాణ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ బ్రతుకును కొనసాగిస్తున్నారే కానీ రాష్ట్రం వచ్చిన తరువాత కళాకారుల్లో కాస్త బ్రతుకు మెరుగుపడుతుంది అని అనుకున్నారు కానీ అది కొంతమందికే సాధ్యమైంది. వందల వేల మంది కళాకారులు ఇంకా అనాధలు గానే మిగిలి పోయి బ్రతుకును కొనసాగిస్తున్నారు.

ఇక అధికారం కోసం తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల కోసం ప్రతి కళాకారునికి 5000 రూపాయల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చింది. కనీసం కళాకారులకు సరైన గౌరవం ఇస్తూ వారిని గుర్తించి వారికి ఇస్తామన్న ఆర్థిక సహాయాన్ని ఇంతవరకు ప్రభుత్వం దృష్టి సారించలేదు. కళాకారులు తెలంగాణ సంపద అని కొనియాడిన కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి జానపదానికి ఆ జానపదాన్ని మోసుకొచ్చే కళాకారులకు పాలకుల సానుభూతి కూడా దొరకడం లేదు. అందుకే తెలంగాణలో ఉన్న కళాకారులు మళ్లీ తమ కళాలను గలాలను వినిపించేలా సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణలో సినిమా జానపద సకల కలల జాయింట్ యాక్షన్ కమిటీలు 16 సంఘాలతో ఏర్పడిన సమస్యలు చర్చించిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన కనీసం ప్రభుత్వాన్ని ఒక్క చిన్న స్పందన కూడా లేదు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల కళాకారులు డబ్బు చేత బట్టి దండోరా వేయాలన్న సంసిద్ధతతో కదం తొక్కుతున్నారు. నాడు కాలికి గజ్జ కట్టి భుజాన కండువా వేసుకొని ఎనక ముందు చూస్తావ్ ఏంది రాజిగ ఓరి రాజిగా.. ఎత్తుకు తెలంగాణ జెండా రాజిగా ఓరి రాజిగా అంటూ కదం తొక్కిన పాట ఆనాటి పాలకుల మెడలు వంచి కోటలు కూల్చేసింది. తెలంగాణ అంటేనే పోరాటానికి పురిటి గడ్డ అన్న నానుడిని మరొకసారి రుజువు చేస్తూ తెలంగాణ రాష్ట్రం పోరాటాల వల్లనే ఆటపాటల రూపంలో ఢిల్లీ మెడలు ఉంచి గల్లీకి రప్పించింది అన్న పాట ఉధృత రూపాన్ని తెలంగాణ యావత్తు కళాకారులకు చేయూతన అందించారు. అదే కళాకారులు మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తమ గోడును తమ బతుకు వెతలను చెబుతూ మరొక్కసారి గజ్జ కట్టి గళం విప్పి ఈ ప్రభుత్వాలపై తెలంగాణ కళాకారుల పట్ల వివక్షతను చాటేలా సన్నద్ధమవుతున్నారు.

పాట కున్న ప్రస్థానం గొప్పది పాటకు ఉన్న వేగం అత్యంత ప్రమాదకరమైనది. పాట నైజం యుద్ధాన్ని కూడా చేయిస్తుంది. పాట ప్రజల మనసుల్లోకి వెళితే అధికారం కూడా కూలిపోతుంది.. అదే పాట తిరగబడితే చావును కూడా పరిచయం చేస్తుంది. అందుకే పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రాజకీయ వాదులు నాయకులు ప్రభుత్వాలు ఒకసారి తెలంగాణ రాష్ట్రంలో 550 కళాకారులే కాదు ఇంకా వేల మంది కళాకారులు అర్హత కలిగిన అనుభవం కలిగిన కళాకారులు అన్యాయం అయిపోయారనే వివక్ష గురయ్యారని వాస్తవ సత్యాలు ఇకనైనా ప్రభుత్వం గుర్తించాలి.. లేదంటే రాబోయే తెలంగాణలో మరొకసారి పాట ప్రస్థానం కదం తొక్కితే అధికారం కోట మేడలు పేక మేడల్లా కూలిపోయే ప్రమాదము లేకపోలేదు.. కళాకారులకు అన్యాయం చేసిన ప్రతి ఒక్కరూ జీవితంలో ఆ క్షోభను ఎదురు పోకుండా ఉండలేరు.. కళాకారులకు ద్రోహం చేసిన వారు చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారు.

# పూర్వజన్మ ఫలితం మీకు తెలుసా..!?



జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక



Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

మనకు పూర్వ జన్మ కర్మల వలననే ఈ జన్మలో, తల్లి, తండ్రి, అన్న, అక్క, భార్య, భర్త, ప్రేమికుడు, ప్రియురాలు, మిత్రులు, శత్రువులు మిగతా సంభంధాలు ఈ ప్రపంచంలో మనకు లభిస్తాయి. ఎందుకంటే మనం వీళ్లకు ఈ జన్మలో ఏదో ఒకటి ఇవ్వవలసి, లేదా తీసుకొన వలసి రావచ్చును. మనకు సంతాన రూపంలో ఎవరెవరు వస్తారు. మనకు పూర్వ జన్మలో సంబంధం వున్న వాళ్ళేఈజన్మలో సంతాన రూపంలో జన్మిస్తారు, అవ్వే మన శాస్త్రాల ప్రకారం నాలుగు రకాలుగా వున్నట్లు చెబుతారు...

### ఋణానుబంధం:-

గత జన్మలో మనం ఎవరి వద్దనైనా రుణం తీసుకుని వుండచ్చు లేదా ఎవరో ఒకరి ధనాన్ని నష్ట పరచి వుండచ్చు. అటువంటి వాళ్ళు మీకు సంతాన రూపంలో జన్మించి లేదా ఏదైనా వ్యాధి రూపంలో వచ్చి మీ వద్ద వున్న పూర్తి ధనం ఖర్చు అయ్యే వరకూ వుండి ఆ పాత ఖర్చులు సరి సమానం అయ్యేవరకు మనతోనే వుంటారు.

### శత్రువులు - పుత్రులు:-

మన పూర్వ జన్మలో శత్రువులు మనపై వారు తమ తమ కక్షను తీర్చుకోవటానికి మన ఇంట్లో సంతాన రూపంలో తిరిగి పుడతారు. అలా పుట్టి తల్లి దండ్రులతో పెద్దయ్యాక కొట్లాటలు, నానా గొడవలూ చేస్తారు. జీవితమంతా ఏదో ఒక విషయంలో ఏడిపిస్తూనే వుంటారు. ఎల్లప్పుడును తల్లితండ్రులను నానా యాతన పెడుతూ వాళ్ళ పరువు తీసి వాళ్ళను దుఃఖితులను చేస్తూ ఆనంద పడుతుంటారు.

### తటస్థ పుత్రులు :-

వీళ్ళు ఒక వైపు తల్లి తండ్రులకు సేవ చెయ్యరు... మరో వైపు సుఃఖంగా కూడా వుంచరు, వాళ్ళను వాళ్ళ మానానికి వాళ్ళను వదిలేసి వెళ్తారు. వాళ్ళ వివాహానంతరం తల్లిదండ్రులకు దూరంగా జరిగి పోతారు.

### సేవా తత్పరత వున్న పుత్రులు:-

గత జన్మలో మీరు ఎవరికైనా బాగా సేవచేసి వుండవచ్చును, ఆ రుణాన్ని తీర్చుకోవటానికి మీకు కొడుకు లేదా, కుతూరు రూపంలో ఈ జన్మలో వస్తారు. అలా వచ్చి బాగా సేవను చేస్తారు. మీరు గతం లో ఏది చేసుకున్నారో ఇప్పుడు అదే సంప్రాప్తిస్తుంది. మీరు గత జన్మలో ఎవరికైనా సేవ చేస్తే, ఈ జన్మలో మన ముదుసలి తనంలో మనకు సేవ చేస్తారు. లేకపోతే మనకు వృద్ధాప్యంలో గుక్కెడు నీళ్లు పోసే వారుకూడా మనవద్ద వుండరు.

ఇది పూర్తిగా మనుష్యులకు మాత్రమే అమలు అవుతుంది అని అనుకోవద్దు. ఈ క్రింద చెప్పిన ప్రకారం ఎలాంటి విధంగా నైనా పుట్టవచ్చును. ఒకవేళ మీరు ఒక ఆవుకి నిస్వార్థమైన సేవ చేసి వుండవచ్చును వాళ్ళే మీ కొడుకు లేదా, కూతురుగా మీ ఇంట పుట్టవచ్చును. ఒక ఆవుకి తన దూడకు సమంగా పాలు తాగనియ్యాకుండా దూరంగా వుంచిన పాపానికి వాళ్ళే కొడుకు లేదా, కూతురుగా మీ ఇంట పుడతారు. లేదా మీరు ఏదైనా నిరపరాధి జీవిని సతాయించారనుకో, వాళ్ళు మీకు శత్రువు రూపంలో పుట్టి మీతో తన గత శత్రుత్వం యొక్క కక్ష తీర్చుకుంటారు. అందుకనే జీవితంలో ఎవరికీ కూడా కీడు, చెడు చెయ్యవద్దు. ఎందుకనగా ప్రకృతి నియమం ప్రకారం మీరు ఏది చేస్తే దానికి ఈ జన్మలో లేదా వచ్చే జన్మలో నూటికి నూరు శాతం ఎక్కువ చేసి అనుభవంలో కి తెస్తుంది. మీరు ఒక వేళ ఎవరికైనా ఒక్క రూపాయి దానం చేస్తే అది మీ ఖాతాలో నూరు రూపాయలుగా జమ చెయ్యబడతాయి. ఒకవేళ మీరు ఎవరి వద్దయినా ఒక్క రూపాయి లాక్కుంటే మీ ఖాతా నుంచి నూరు రూపాయలు తీసివేయబడతాయి. (అనగా పాప పుణ్యాలు) కొద్దిగా ఆలోచించండి.. మీరు మీతో కూడా ఎంత ధనాన్ని తెచ్చుకున్నారు, మళ్లీ ఎంత ధనాన్ని మీ వెంట తీసుకెళ్తారు..? ఇప్పటివరకు పొయినవాళ్లు ఎంత బంగారం, వెండి పట్టుకుపోయారు..? మీరు పోయె ముందు మీ బ్యాంకులో ఉన్న నగా, నట్రా, డబ్బు మూలుగుతుందో అదిపూర్తిగా పనికి రాని సంపాదన కాదా..?

ఒకవేళ మీ మీ సంతానం సమర్థులైతే మీరు వదిలిన డబ్బు దస్కం వాళ్లకు అనవసర వస్తువు కాదా..? వాటి అవసరం వాళ్లకు లేదు కదా..? ఒక వేళ వాళ్ళు ఆ డబ్బు దస్కం వాడుకున్నట్లయితే వాళ్ళు ఎందుకూ కొరగాని వాళ్ళుగా, చేతకాని వాళ్ళుగా అయిపోతారు కదా. వాళ్ళు సదరు డబ్బు, నగానట్రా వాడుకుని కొద్ది రోజుల్లోనే వాళ్ళని వాళ్ళే నాశనం చేసుకుని తీరుతారు. ఆ తర్వాతే వాళ్లకు శాంతి లభిస్తుంది. నేను, నాది, నీది అన్నది అంతా ఇక్కడికిక్కడే పనికి రాకుండా పోతుంది. ఏది కూడా వెంట రాదు. ఒకవేళ మీ వెంట వస్తే గిస్తే మీ పుణ్య ఫలం వెంట వస్తుంది. కావున ఎంత వీలయితే అంత మంచికర్మలు చెయ్యండి.

# ఎల్లప్పుడూ నేను మీతో ఉంటాను అని హామీ



జయభేరి, జూబ్లీహిల్స్ :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్పేట్ డివిజన్ సూర్యనగర్ కాలనీ రెసిడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇప్పటికే అధికారులతో సమీక్షలు నిర్వహించామని, సుమారు ₹240 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మైనారిటీలకు న్యాయం జరగలేదని, ఉన్న ఒక్క మైనారిటీ మంత్రికి కూడా పూర్తి అధికారాలు ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఆ మంత్రిని కేవలం ఒక "కీలు బొమ్మలా వాడుకున్నాడు" అని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని, త్వరలోనే అజారుద్దీన్ ని మంత్రిగా నియమించనున్నారని తెలిపారు. "ఎలక్షన్ సమయం మాత్రమే కాదు, ఎల్లప్పుడూ నేను షేక్‌పేట్ ప్రజలతో ఉంటాను" అని హామీ ఇచ్చిన మంత్రి, షేక్‌పేట్ డివిజన్ అభివృద్ధి పట్ల తన కట్టుబాటును వెల్లడించారు. తెలంగాణలో మైనారిటీ వ్యక్తులను ఉన్నత స్థానాల్లో ఉంచేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పనులు చేయలేదని, అబద్ధాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి - బిఆర్ఎస్ మధ్య రహస్య అవగాహన ఉందని, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి మళ్లించారని పేర్కొన్నారు. "అసెంబ్లీ ఎన్నికల్లో 37% ఓట్లు తెచ్చుకున్న బిఆర్ఎస్, పార్లమెంటు ఎన్నికల్లో 15%కి పడిపోవడం దీనికి సాక్ష్యం" అని ప్రశ్నించారు. "మైనారిటీ సోదరులు టిఆర్ఎస్‌కి ఓటు వేస్తే, అది బిజెపికి వేసినట్లే అవుతుంది" అని మంత్రి తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువ నాయకుడు నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. "ఇంకా మూడు సంవత్సరాలు మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. నేను, అజారుద్దీన్, ఎమ్మెల్యే అయిన తర్వాత నవీన్ యాదవ్ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటాం" అని సూర్యనగర్ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.



## నూతన మల్టీ క్యూజైన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

జయభేరి, మేడిపల్లి :

పీరజాదిగూడ మున్సిపాలిటీ ఉప్పల్ డిపో పరిధిలో నూతన మల్టీ క్యూజైన్ రెస్టారెంట్ హోటల్ పారిస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా, మాజీ మేయర్ అమర్ సింగ్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ హోటల్ పారిస్ టీంకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రుచికరమైన భోజనాన్ని సమాజానికి అందించే వారి ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బచ్చా రాజు, సీనియర్ లీడర్ పప్పుల అంజి రెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం



జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపాలిటీ శ్రీ శ్రీ నగర్, 60 అడుగుల రోడ్డులో 8వ వార్డు పరిధిలో ₹40 లక్షల విలువైన నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ (CC) రోడ్ల ప్రారంభోత్సవం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అమర్ సింగ్ కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, 8వ వార్డు నిరంతర అభివృద్ధి కోసం తన నిబద్ధతను, దార్శనికతను వివరించారు. ఈ వేడుకలో సీనియర్ నాయకులు బండి శ్రీను, కాలనీ సభ్యులు నాగరాజు, యర్ర ఇళయ్య యాదవ్, సుధాకర్, నంద కిశోర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, గిరి బాబు, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యుడిషియల్ రిమాండ్ కు ఇంచార్జి ఎస్ఈ రామారావు

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 30:

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఇంచార్జి ఎస్ఈ ఊడెపు రామారావును జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ డీఎస్పీ జగదీశ్ చందర్ తెలిపారు. యాదగిరిగుట్టలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఊడెపు రామారావు ప్రస్తుతానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ విద్యుత్ ఇంచార్జి ఎస్ఈగా వ్యవహరిస్తున్నారు. యాదగిరిగుట్టకు చెందిన కాంట్రాక్టర్ యాదగిరిగుట్ట దేవస్థానంలో లడ్డూ మిషనరీని మూడు నెలల క్రితం టెండర్ ద్వారా సప్లై చేశాడు. దీనికి సంబంధించి రూ.11.90 లక్షల బిల్లు అయింది. అయితే ఈ బిల్లు మంజూరు చేయడానికి టెంపుల్ ఈఈ రామారావు బిల్లులో 20 శాతం లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అయితే అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో రూ. 1.90 లక్షలు ఇవ్వడానికి అంగీకరించాడు. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేక వెంటనే నల్లగొండ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి ఊడెపు రామారావుపై నిఘా పెట్టారు. ప్రస్తుతం మేడారం జాతర ఇంచార్జి ఎస్ఈగా ఊడెపురామారావు వ్యవహరిస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం మేడారంకు వెళ్లి తిరిగి వస్తూ ఫిర్యాదుదారుడైన కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి హైద రాబాద్ బోడుప్పల్ లో కలవమని చెప్పాడు. కాంట్రాక్టర్ అక్కడ కలిసిన తర్వాత ఆయన నుంచి ఊడెపు రామారావు రూ.1.90 లక్షలు తీసుకున్నాడు. వెంటనే అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఊడెపు రామారావును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఊడెపు రామారావును నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి అక్కడి నుంచి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.



# శ్రీమాతా సద్గురు అకాడమీ కార్తీక సంగీత-నృత్య వైభవం

- ప్రముఖ గాయని & డబ్బింగ్ ఆర్టిస్ట్ యక్కలూరి వరలక్ష్మికి
- సుద్దాల అశోక్ తేజ కితాబు

జయభేరి, హైదరాబాద్ :

"శ్రీమాతా సద్గురు మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ" వారి కార్తీక మాస సంగీత నృత్య వైభవం కార్యక్రమము సంస్థ అధ్యక్షురాలు బి కే అపర్ణ, ఉపాధ్యక్షులు పి భాస్కరరావు ఆధ్వర్యంలో రంగ రంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, నటులు పృధ్విరాజ్, మ్యూజిక్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, బిజెపి కల్చరల్ సెల్ కన్వీనర్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ, సీనియర్ సింగర్ జైహింద్, నిర్మాత విజయ చిత్ర ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్ హాజరయ్యారు.

సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ అపర్ణ గారు ఎన్నోవేల సేవ కార్యక్రమాలు ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారు ఈవెంట్ అంటే ఈరోజు చేసిన విధంగా ఉండాలని ప్రశంసించారు, కళాకారులకు, గురువులకు శ్రీ అపర్ణ ఒక ఇన్స్పిరేషన్, లలితా దేవి అమ్మవారు అనుగ్రహంతో కొన్ని వేలమంది కళాకారులను కళా రంగంలో తీర్చిదిద్దిన ఘనత అపర్ణకి దక్కింది అని పృథ్వీరాజ్ అన్నారు, తెలుగు రాష్ట్రాల నుండి గాయని గాయకులు, నృత్యకారులు విచ్చేశారు తమ గాన, నాట్య ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు. యక్కలూరు వరలక్ష్మి ప్రముఖ గాయని & డబ్బింగ్ ఆర్టిస్ట్ యూట్యూబ్ లో సాంగ్స్ పాడుతూ మూవీస్ లో తెలుగు, కన్నడ లో డబ్బింగ్ చెప్తూ ఈ కళ విభాగం లో తన ప్రతిభ చాటుకున్నారు. మూవీ యాక్టర్ పృధ్విరాజ్, మూవీ డైరెక్టర్ విజయ్ సర్ మరియు శ్రీమాతా సద్గురు మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆర్గనైజర్ Bk.అపర్ణ మేడం చేతుల మీదగా ప్రముఖ సింగర్ వరలక్ష్మి కి అవార్డు మరియు ప్రశంసా పత్రం శాలువా సన్మానం, పూలమాల, తలపాకతో పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరేగ స్టూడియో అధినేత చంద్రమోహన్ నరసరాజు, నాగమణి, ఆనంద రాజ్, సునీత, ప్రసాద్ రావు, ఉమగారు, కనకయ్య, చందు, విజయలక్ష్మి, శంకర్, నర్సరావు, విల్సన్, వరుణ్, నర్తన్, అక్షర, సహస్ర, శతాక్షి, మొదలవారు పాల్గొన్నారు. అపర్ణ మేడం గారికి కళాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమం

- ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్.

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని తుర్కపల్లిలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, హౌసింగ్ డిఇ అశోక్, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లును ప్రారంభించినారు.

ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. రూ 5 లక్షలతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ కంఠం కృష్ణా రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





సోమాజిగూడ డివిజన్ లో నవంబర్ 4వ తేదీన జరిగే KTR పర్యటన సందర్భంగా Route Map ను పరిశీలిస్తున్న సబితమ్మ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, MLC నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, సోమాజిగూడ డివిజన్ పార్టీ అధ్యక్షుడు అప్పుఖాన్, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, మధు యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జయభేరి, హైదరాబాద్



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించటం జరిగినది. SHO హయాత్ నగర్ ఆధ్వర్యంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి రాఘవేంద్ర హోటల్ వరకు మరల హయాత్ నగర్ పోలీస్ స్టేషన్ వరకు వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించటం జరిగినది.

జయభేరి, హయాత్ నగర్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం వివిధ మైనారిటీ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి మైనారిటీలకు సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించారు. మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, వారి అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనారిటీ నేతలకు నమ్మకమిచ్చారు. డా. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మైనారిటీ సంఘాల ప్రతినిధులు రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, ఫహీం ఖురేషి, పలు మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జయభేరి, హైదరాబాద్

## ఆర్థిక సహాయం



జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 30:

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి చెందిన బాబు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ అనిత ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ సహకారంతో 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నర్సింహా గౌడ్ తదితరులు పాల్లొన్నారు.

# మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన డిసిపి ఆక్షాంశ్ యాదవ్



జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 30:

యాదగిరిగుట్ట పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఆదేశాలు మేరకు గురువారం యాదాద్రి ఏసిపి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని లక్కీ పంక్షన్ హాల్ లో మెగా రక్తదానం శిబిరం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ సిఐ బాస్కర్ రావు, రూరల్ సిఐ శంకర్ గౌడ్, ఆలేర్, రాజపేట, తుర్కపల్లి, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ లతో పాటు వారి సిబ్బంది, ప్రజలు, మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం నిర్వహించారు.



## మొగిలిగిద్దలో పంట నష్టం అంచనా

- రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా

**జయభేరి, రంగారెడ్డి :**

ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి వ్యవసాయ శాఖా అధికారులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో పర్యటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా స్థానిక అధికారులతో కలిసి వరి పంటను పరిశీలించడం జరిగింది. అదే విధంగా రైతులతో మాట్లాడుతూ.. రైతులు అధైర్య పడకూడదనీ 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తారని, నష్టపోయిన అన్ని గ్రామాల్లో అన్ని పంటలను పరిశీలించి నివేదిక లను పంపించాలని అధికారులకు ఆదేశించడం జరిగిందని అధికారి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఫరూక్ నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, రైతులు పాల్గొనడం జరిగింది.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్




**జయభేరి, మల్లాపూర్ :**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి జ్ఞాపకార్థం గురువారం ఉదయం రాచకొండ మల్కాజ్గిరి DCP ఆధ్వర్యంలో నాచారం PS పరిధిలో గల VNR Gardens మల్లాపూర్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో రక్తదానంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఘట్కేసర్ మైనార్టీ యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ డిసిపి పద్మజ, ఏసిపి చక్రపాణి, ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ హీనా, మేడ్చల్ నియోజకవర్గం మాజీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫారుక్, బొట్టు సురి, ఖమర్, విష్ణువర్ధన్, ఉస్మాన్, కలీం, ముజఫర్ జమీర్, మీర్ అబ్బాస్, పవన్, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలోని యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు చెడు వ్యాసనాలకు బానిస కావద్దు



**జయభేరి, మేడిపల్లి :**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం కాచవని సింగారం లోని నీల్ గొగేటె ఇంజనీరింగ్ కాలేజీలో సుమారు 300 మంది విద్యార్థులతో పోలీస్ అమరవీరుల త్యాగాలు పై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థులు దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించి, వారికి గౌరవ ప్రధానమైన నివాళి సమర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందా రెడ్డి మాట్లాడుతూ.. "పోలీస్ అమరవీరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజ రక్షణ కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. విద్యార్థులు తొందరపడి చెడు వ్యాసనాలు కు అలవాటు బానిస కావద్దు అని, యువతే దేశానికి ఆస్తి అని, ఏదైనా ఎదుర్కొనే ధైర్యం, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందా రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## విశాల ధర్నాను విజయవంతం చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 30:**

నవంబర్లో బీఎస్పీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ లో నిర్వహిస్తున్న విశాల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల బిక్షపతి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సత్తయ్య ఆధ్వర్యంలో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఏకైక డిమాండ్తో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో విశాల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రస్తుతం బీసీలకు అమలు అవుతున్న 27% రిజర్వేషన్ల కోసం బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్సీరామ్ నేతృత్వంలో 42 రోజులు దేశ పార్లమెంటు ముందు మండల్ కమిషన్ అమలు చేయండి, కుర్చీ దిగండి అనే నినాదంతో సుదీర్ఘ నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాపోలు నరసింహారెడ్డి, పల్లెపాటి జమ్మయ్య, కోట శంకరయ్య, కొంతం రాంనర్సయ్య, నర్సింలు పాల్గొన్నారు.

# ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ఊరికే వచ్చినవి కావు


**జయభేరి, శామీర్ పేట :**



శామీర్ పేట నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సర్దార్ వల్లభబాయి పటేల్ 150 వ జన్మదిన వేడుకలు జరుగుతున్నాయి. దేశం ఐక్యంగా సుభిక్షంగా ఉండడానికి ఆయన చేసిన త్యాగం, చేసిన కార్యదీక్ష, పట్టుదల, కమిట్మెంట్ ఈ తరాలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకుంది. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం నడుస్తుంది. స్పోర్ట్స్ పర్సనల్స్, వివిధ రంగాల్లో నిష్ణాతులు, సమాజహితం కాంక్షించే వారు, యువకులను ఇందులో భాగస్వామ్యులను చేస్తున్నాం. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ర్యాలీ నిర్వహించబోతున్నాం. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ఊరికే వచ్చినవి కావు. మనం ఎగరవేసే జెండా మామూలుది కాదు. వందల సంవత్సరాల పాటు లక్షలదిమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారు. అండమాన్ లాంటి భయంకరమైన జైలల్లో జీవితం గడిపారు. వారు త్యాగాలు మరచిపోకూడదని ఇలాంటి కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్నారు. మన జెండా, మన దేశ భక్తి మనల్ని కలిపి ఉంచుతుంది. అనేక సంస్థానములను విముక్తి చేసి భారత దేశంలో విలీనం చేసిన మహనీయుడు. 15 ఏళ్లనుండి 29 ఏళ్ల వయసు ఉన్నవారు QR కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న. మరొక సారి భారత జాతి పార్టీలు, జెండాలు పక్కన పెట్టి ఒకటే జెండా మువ్వన్నెల జెండా.. ఒకటే సిద్ధాంతం భారత జాతి సిద్ధాంతం అని ఆవిష్కరించాలని కోరుతున్న. త్వరలో నిర్వహించే 8 కిలోమీటర్ల ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బిజెపి కార్యకర్తలు, నాయకులు అందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను. NCC NSS వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తాం. నియోజకవర్గాల వారీగా కూడా ఈ ర్యాలీలు నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో ఐసయ్య, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, nss అధికారి విశ్వనాథ్, విజయ్ కుమార్, శ్రీనివాస్, మహేంద్ర రెడ్డి, ముత్యంరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# "భాష్యం" బరితెగింపు..!

- విహారయాత్ర పేరుతో ఒక్కో విద్యార్థి నుండి రూ.3 వేలు వసూలు
- 4వ తరగతి విద్యార్థికి ప్రమాదం జరిగిన పట్టించుకోని.. వైనం!
- బాధ్యతారాహిత్యం.. నిర్లక్ష్య సమాధానం..!
- ఎస్కర్షన్ లో ప్రమాదం జరిగి.. 5 రోజులైనా.. పరామర్శలతో కాలయాపన..!
- విద్యార్థికి ముందు రెండు దంతాలు విరిగిపోయాయి..
- ఇక జీవితంలో ఆ దంతాలు మళ్లీ రావు..
- ఆర్టిఫిషియల్ దంతాలకు లక్షల్లో ఖర్చు..!
- ప్రైవేట్ లో ట్రీట్మెంట్ చేయించుకోలేక ప్రభుత్వ డెంటల్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న.. విద్యార్థి పేద తల్లిదండ్రులు..



**జయభేరి, హైదరాబాద్ :**

భాష్యం స్కూల్ బరితెగింపు పరాకాష్టకు చేరింది. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల ఫీజులు వసూలు చేసే భాష్యం స్కూల్ నిర్లక్ష్యం.. ఓ విద్యార్థికి జీవితాంతం దంతాలు కోల్పోయేలా చేసింది. ఫీజుల బకాయిల పేరుతో విద్యార్థులను పరీక్షలకు కూడా అనుమతించని భాష్యం స్కూల్.. విహార యాత్ర పేరుతో మళ్లీ వసూళ్లకు పాల్పడింది. ఒక్కో విద్యార్థి నుండి ఎస్కర్షణ్ కోసం రూ.3 వేలు వసూలు చేసింది. ఈ నెల 26వ తేదీ ఆదివారం భాష్యం స్కూల్ విద్యార్థులను ఎస్కార్షన్ కోసం శంకర్ పల్లి లోని ఎస్ కె ఎఫ్ వాటర్ ఫాల్స్ కు తీసుకెళ్లారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ బాధ్యత రాహిత్యంగా ఓ చిన్నారి విద్యార్థి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించింది. భాష్యం స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యంతో 4వ తరగతి చదువుతున్న రుద్రాల యువాన్ష్ ఆదిత్య కిందపడి తన రెండు దంతాలను పోగొట్టుకున్నాడు. తీవ్ర గాయాలకు గురయ్యాడు. అయినా భాష్యం స్కూల్ సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. కనీసం ఆ చిన్నారి ని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి కూడా తీసుకు వెళ్లకుండా ఇంటికి పంపించి వేశారు. దీనిపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**భాష్యం నిర్లక్ష్యం ఆ విద్యార్థికి శాపం..!**

విహారయాత్ర పేరుతో తీసుకెళ్లిన భాష్యం స్కూల్ సిబ్బంది విద్యార్థుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించడంతో ఓ చిన్నారి తన దంతాలను జీవితకాలం కోల్పోయాడు. ఇది ఆ విద్యార్థికి తీరని అన్యాయం. నిర్లక్ష్యంగా విద్యార్థిని వైద్య పరీక్షలు చేయించకుండా ఇంటికి పంపడంతో తల్లిదండ్రులే హస్తినాపురంలోని ఓ డెంటల్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించారు. అయినా భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ గాని, టీచర్స్ గాని పరామర్శించిన పాపాన పోలేదు. దీంతో ఎల్బీనగర్ ఆర్కే పురం లోని భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ అప్పారావు గారిని నిలదీయగా.. ట్రీట్మెంట్ చేయిస్తామని అంగీకరించి పరామర్శలతో చేతులు దులుపుకుంటున్నాడు.

**గత్యంతరం లేక ప్రైవేట్ డెంటల్ హాస్పిటల్..!**

భాష్యం స్కూల్ యాజమాన్య వైఖరి దారుణంగా తయారయింది తయారైంది. విషయం తెలిసినా పరామర్శలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు వైద్య ఖర్చులు భరించలేక యువాన్ష్ ఆదిత్య ను చైతన్యపురిలోని పననీయ డెంటల్ వైద్య కళాశాలలో ట్రీట్మెంట్ చేయిస్తున్నారు. భాష్యం స్కూల్ యాజమాన్య నిర్లక్ష్యంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం.. భాష్యం స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థి సంఘాలు, జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఫీజుల పేరుతో ముక్కు పిండి మరీ వసూలు చేసే భాష్యం స్కూల్ యాజమాన్యం.. ఓ విద్యార్థి విహార యాత్రలో తీవ్రంగా గాయపడిన బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల విద్యార్థి సంఘాలు పడుతున్నాయి. వెంటనే 4వ తరగతి చదువుకున్న విద్యార్థికి పూర్తి వైద్య పరీక్షలు చేయించి, ట్రీట్మెంట్ కోసం పూర్తిగా సహకరించాలని, విద్యార్థి తల్లిదండ్రులు పేదలు అయినందున రుద్రాల యువాన్ష్ ఆదిత్య కు 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో భాష్యం స్కూల్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కేసులు నమోదు చేయించి పోరాటాన్ని ఉదృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.



## ఓవర్సీస్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**జయభేరి, చర్ల, అక్టోబర్ 30 :**

పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ బకాయిలు రూ 303 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినందుకు చర్ల మండల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ భట్టి విక్రమార్క, ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు. 2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించడం, విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువయ్యిందని ఆయన తెలిపారు. నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపిందని, ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారని, ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తోటమల్ల వరప్రసాద్ తెలిపారు. మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగిందని, ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించడం పట్ల చర్ల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ ధన్యవాదములు తెలియజేసారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలో బంద్ విజయవంతం

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 30 :**




ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్రం కమిటీ ఆదేశాల మేరకు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పారామెడికల్, ఇంజనీరింగ్, లా కళాశాలలో బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల బంద్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ; విద్యార్థులకు సుమారుగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల కావాల్సిన ఉంది అని కానీ ప్రభుత్వం మాత్రం తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని అందుకే విద్యార్థులంతా ఏకమై గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు అని అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్స్ లేకుండా గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వ కూడా చేస్తున్నది ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి విద్యార్థులను న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అని రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులు పై చదువులు చదువుకోడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని చేయనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్నగర్ టౌన్ కమిటీ కార్యదర్శి శివశంకర్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, చింటూ, వంశీ చంద్ర, కార్తీక్, అమీర్ బాబా, బబ్లు, సాయి, విజయ్, హరి, నవదీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకుంటాం

**జయభేరి, సిద్దిపేట:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కోహెడ మండలం బస్వాపూర్ పోరెడ్డిపల్లిలో వరద ఉధృతికి తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య వెళ్ళే బ్రిడ్జి వద్ద మోయ తుమ్మెద వాగు, ముంపునకు గురైన వారి పంట, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ కరీంనగర్, సిద్దిపేట,హనుమకొండ జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ పరిధిలో పూర్తిగా నష్టం జరిగింది. రైతాంగం పూర్తిగా నష్టపోయింది. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతింది..కొట్టుకుపోయింది. రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. ఇప్పుడే ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హుస్నాబాద్ లో పర్యటించాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేశాం. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలి..ఇక్కడ పర్యటించాలి. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని ప్రభుత్వం బాధ్యత గా రైతులను ఆదుకుంటాం. నియోజకవర్గంలో ముగ్గురికి ప్రాణ నష్టం జరిగిందని వెల్లడించారు.

## చిత్స్వరూప!

తే.గీ. ఆది మధ్యాంత రహితాయ!అద్భుతాయ!
శిష్ట రక్షణ జేతువు; దుష్టులకు
వేయు చుందువు శిక్షలు విడవకుండ
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. అచ్యుతుండ వగుచు అవనిలో నెప్పుడు
అద్భుతములు జూపి అలరు చుండ
విశ్వరూప మనుచు విశ్వసింతుము
మేము
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. అలుపు సొలుపు లేక ఆరాధనలు జేసి
స్వాంత మందు ప్రణవ జపము తోడ
ముక్తి కోరుచుండి మ్రొక్కెదు వారము
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. భవ భయహరాయ!నీయందు భక్తి గల్గి
ధ్యాన మందున యుందుము తప్పకుండ
కరుణ తోడను మముజూచి గావవయ్య;
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. ఇహ పర సుఖములను ఇచ్చెడు ఈశ్వరా!
ముక్తి నొసగు వాడ శక్తి రూప!
శాశ్వతాయ! మాకు శాంతి దొరకనిమ్ము;
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# ఆర్థికంగా నష్టపోతున్న విద్యాసంస్థలు

- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్ మెంట్ వేయడంలో జాప్యం

**జయభేరి, చర్ల, అక్టోబర్ 30 :**



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్ మెంట్ వేయడం లో జాప్యం చేయడం వల్ల విద్యాసంస్థలు ఆర్థికంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంబోజి సతీష్ తెలిపారు. ప్రైవేట్ కాలేజీలను నమ్ముకొని వేల మంది బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని, వారి కుటుంబ పోషణ యాజమాన్యాలు ఇచ్చే నెల జీతం పై ఆధార పడుతుందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలకు నిధులు మంజూరు చేయకపోవడం తో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితుల్లో లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు యూనివర్సిటీకి పర్మిషన్ ఫీజులు, బిల్డింగ్ అద్దెలు, లెక్చరర్స్ జీతాలు, కరెంట్ బిల్లులు, స్టేషనరీ ఖర్చులు భరించలేక కాలేజీలను ఇప్పటికే మూసుకున్నారని, మరి కొన్ని కాలేజీలు మూసుకునే స్థితి లోకి వచ్చాయని తెలిపారు. మూతబడిన కాలేజీల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని, ఈ విషయమై ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని, ఉన్నత విద్యా సంస్థల సమైక్య, నవంబర్ 1 లోపు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే నవంబర్ 3 తేది నుండి నిరవధిక బంద్ చేయుటకు నిర్ణయించిందన్నారు. హైద్రాబాద్ లో లెక్చర్లతో బహిరంగ సభ, 10 లక్షల మంది విద్యార్థులతో నిరసన కార్యక్రమాలను చేయుటకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంబోజి సతీష్ కోరారు. శ్యామల సాంబ శివ రావు, పోజ్జయ్య, ఇడమయ్యలు ఉన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మీద ఉన్న శ్రద్ధ నష్టపోయిన రైతులమీద లేదు

- బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు

**జయభేరి, చర్ల, అక్టోబర్ 30 :**

రైతులను ఆదుకొనే నాథుడే లేదు అని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఒకపక్క రైతులు సామాన్య ప్రజలు తుఫాను దాటికి సర్వం కోల్పోయి నిస్సహాయులుగా మిగిలితే ముఖ్యమంత్రికి, మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యేలకు చీమ కుట్టి నట్టు కూడా లేదని, కనీసం క్షతగాత్రులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించాల్సి ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొనడం కడు విచారకరమని, ఇటువంటి ప్రజాపాలన గతంలో ఎన్నడు చూడలేదని, రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పక్క రాష్ట్రం ఒకపక్క పూర్తి సన్నదంతో ఉంటే ఇక్కడ మాత్రం ఏదో తూతూ మంత్రంగా సమీక్షలు జరిపి, ఎక్కడ కూడా అధికారులను ఎవరిని అప్రమత్తం చేయకపోవడంతో మీటింగులు పెట్టక పోవడం వలన ఆపార నష్టం జరిగిందని, ఎప్పుడు వరదలు, తుఫానులు వచ్చినా రైతుకి నష్ట పరిహారం అందడం లేదని, రైతన్నలు చేతికి అందిన పంటను కోల్పోయారని, పంట నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం అందించాలని, వరద బాధిత ప్రాంత ప్రజలను తక్షణం ఆదుకోవాలి ఆయన డిమాండ్ చేసారు.

## పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

- కట్టేబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు




**జయభేరి, గార్ల, అక్టోబర్ 30:**

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మొంథా తుఫాన్ ప్రభావంతో గార్ల మండల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని,పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకొని వారికి భరోసా కల్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పంటలను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, మొల్గే నక్కపై తాటి పండు పడ్డట్టు తుఫాను ప్రభావం వల్ల చేతికి అందిన పంట పూర్తిగా నేల వాలి నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన పత్తి పంటను ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.దెబ్బతిన్న పంటలను యుద్ధ ప్రాతిపదికన అధికారులు పరిశీలించి,పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు రాగం రమేష్,పోతుల నరసింహారావు, ధూపాటి జనార్ధన్,పొన్నం వెంకన్న, రాగం సత్యం, ఇరుగు వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

- ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి
- కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి
- తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి
- ప్రభుత్వం మొద్దునిద్రను వీడి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**



ఎస్సీ, బీసీ, ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు గురువారం దేవరకొండ పట్టణం లోని బీసీ హాస్టల్ ను బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని ఆయన కోరారు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి అని ఆయన అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి అని ఆయన అన్నారు.తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండు చేశారు. బీసీ,ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ను ప్రభుత్వం గాలికి వదిలి వేసింది అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్,అనిల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మా పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు డిమాండ్

**జయభేరి, పరవాడ:**




పరవాడ ఫార్మా పర్సనల్ కి గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో జనరేటర్ల పై ఫార్మా ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని వెంటనే ఫార్మా పరిశ్రమలకు విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు డిమాండ్ చేశారు. గురువారం పరవాడ సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో శంకర్రావు మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలకు విద్యుత్ పునార్ధనకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తుఫాన్ కారణంగా నిలిచిపోయిన విద్యుత్తును వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. జనరేటర్ల పై ఫార్మా ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహించడం వలన యూనిట్ విద్యుత్తు 9 రూపాయల నుండి 30 రూపాయలు ఖర్చవుతుంది అని దీనికి తోడు ట్రంప్ సుంకాలు వలన ఫార్మా పరిశ్రమలు నష్టాలు పాలవుతే కొన్ని చిన్న పరిశ్రమలు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన విద్యుత్తు సరఫరా లేక పరిశ్రమలు ఇబ్బంది పడుతున్నాయి అన్నారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని కార్మికులకు కార్మికుల ఆవేదన గురవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యుత్ పునార్థానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, ఫార్మాసిటీ స్టాఫ్ ఎండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

## పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**జయభేరి, గార్ల, అక్టోబర్ 30:**




రైతులు పండించిన వరి, పత్తి,మొక్కజొన్న,సోయాబీన్ పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి,అన్ని రకాల వ్యవసాయ పంటలకు భీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ శారదకు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారుల దోపిడిని అరికట్టాలని,వీరి నుండి రైతులకు జరుగుతున్న నష్టాన్ని లెక్క కట్టి ప్రభుత్వమే ఆ మొత్తాన్ని చెల్లించాలని కోరారు.అన్ని రకాల ధాన్యానికి బోనస్ వర్తింపచేసి, కొనుగోలు చేసిన ధాన్యం ఖరీదు చేసిన డబ్బులను 48 గంటలలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు, ఎం.వీరభద్రం,ఎం.మాన్య,రవి, గణేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## CDPO ఖతీజ బేగం అవగాహన కార్యక్రమం

**జయభేరి, పీఏ పల్లి :**

మేడారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో మొదటి, రెండవ కాన్పులలో ఇద్దరు ఆడపిల్లలు ఉండి ప్రస్తుతం 3వ కాన్పు ఉన్న గర్భిణీలను గృహ సందర్శన చేయడం జరిగింది. పిల్లల అక్రమ అమ్మకాలు, చట్టబద్ధమైన దత్తత గూర్చి CDPO ఖతీజ బేగం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ రజిత, అంగన్వాడీ టీచర్స్ కవిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువుకు కేటీఆర్ అండ




**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల కేంద్రం ఎస్సీ కాలనీ కి చెందిన అందుగుల తేజశ్రీ నీట్ లో సీటు సాధించిన ఆర్థిక ఇబ్బందులతో ఫీజు కట్టలేక పోయింది ఈ పరిస్థితి ని ట్విట్టర్లో పోస్ట్ చేయగా కేటీఆర్ స్పందించారు తేజశ్రీకి 1,23 లక్షలు, ఆమె అక్క ప్రవళికకు 1,80 లక్షలు కలిపి మూడు లక్షల మూడువేల ఆర్థిక సహాయం అందించారు. ఇద్దరు విద్యార్థులు MBBS పూర్తయ్యే వరకు సహాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


- మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేత



**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 30 :**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన కార్మిక సంఘం నేత శ్రీను నాయక్. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కన్వీనర్స్ శ్రీను నాయక్ మాట్లాడుతూ; పెరిగిన ధరలకు అనుగుణంగా గుడ్ల ధరలను కట్టెల బిళ్ళను గ్యాస్ బిల్లులను పెంచాలని, పెండింగ్ లో ఉన్న గత విద్యా సంవత్సరానికి, ప్రస్తుతానికి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ పెంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు చిట్టెమ్మ, సుమలత, కాజా బేగం, యాదమ్మ, రెహానా, లలితమ్మ, హసీనా సాలీబి, శివమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 30:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొండాపురం యాదగిరి మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్, మాజీ పాల సంఘం చైర్మన్ కొండ మల్లేశం, మాజీ వార్డు సభ్యుడు బొల్లారం రవి, కొండాపురం నరసింహులు, కొండాపురం మల్లేష్, మృతుని కుమారులు సత్యనారాయణ, విజయ్, శేఖర్ పాల్గొన్నారు.

## తడిచిన వరి ధాన్యం రైతులకు భారీ నష్టం

**జయభేరి, నిర్మల్ల**


ఖానాపూర్ మార్కెట్ యార్డులో వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసింది. రైతులు వర్షంలో ధాన్యాన్ని ఎత్తుతున్నారు. అరుగాలలు పండించిన పంటకు కోతులు. అడవి పందులు మరియు యూరియా కొరతతో కష్టలు పడ్డ రైతన్నలు ఇప్పుడు వర్షం తో పూర్తిగా నష్టం పోయామని లబోదిబోమంటున్నా రైతులు.. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి తమ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ వీడియోలపై దర్యాప్తు వేగం..

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిపై సైబర్ నేరగాళ్లు సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోల వ్యవహారం చుట్టూ తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన అశ్లీల డీప్‌ఫేక్ వీడియోలను అధికారులు తొలగించారు. ఎక్స్ (ట్విట్టర్) ప్లాట్‌ఫారమ్‌లో "దయా చౌదరి" పేరుతో ఉన్న ఖాతా నుంచి ఈ వీడియోలు పోస్ట్ చేయబడ్డాయని. ఆ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేయించినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు . ఈ వీడియోలు ఎక్కడ నుంచి అప్‌లోడ్ అయ్యాయో IP అడ్రస్‌ల ద్వారా గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది అని తెలిపారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఈ వీడియోలు విదేశీ IP అడ్రస్‌ల నుంచి అప్‌లోడ్ అయ్యాయని వెల్లడించారు. అంటే, ఈ నేరంలో అంతర్జాతీయ సైబర్ గ్యాంగ్ ప్రమేయం ఉందని భావిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోల విషయం తెలుసుకున్న వెంటనే చిరంజీవి తీవ్రంగా స్పందించారు. తన ప్రతిష్ఠ, గౌరవం దెబ్బతినేలా వ్యవహరించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆయన పోలీసులను ఆశ్రయించి న్యాయపోరాటం ప్రారంభించారు.ఇటీవలి కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టెక్నాలజీ విస్తృతంగా ఉపయోగించబడుతోంది. కానీ దురదృష్టవశాత్తూ, దానిని దుర్వినియోగం చేసే ఘటనలు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సినీ ప్రముఖుల ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి అసభ్య కంటెంట్ సృష్టించడం పెరుగుతోంది. బాలీవుడ్ స్టార్‌లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య రాయ్, రష్మిక మందన్నా, రజినీకాంత్ వంటి పలువురు ఇప్పటికే ఇలాంటి డీప్‌ఫేక్ ఘటనలకు బలయ్యారు. ఇప్పుడు చిరంజీవి కూడా అదే బారిన పడటం సినీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. అయితే సైబర్ నేరగాళ్లకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. "డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం, పోస్ట్ చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు" అని స్పష్టం చేశారు. మొత్తం మీద, ఈ ఘటన డీప్‌ఫేక్ టెక్నాలజీ ఎంత ప్రమాదకరంగా మారిందో మరోసారి రుజువు చేస్తోంది. పోలీసులు అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# గోవా బ్యాక్‌డ్రాప్ గ్యాంగ్‌స్టర్ డ్రామా టాక్సిక్



'కేజీఎఫ్' ఫ్రాంఛైజీ చిత్రాలు కన్నడ నటుడు యష్‌కు దేశవ్యాప్తంగా తిరుగులేని గుర్తింపును తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆయన బాలీవుడ్ 'రామాయణ'లో రావణాసురుడిగా కనిపించబోతున్నారు. మరోవైపు ఆయన నటిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'టాక్సిక్' శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. గీతూ మోహన్‌దాస్ దర్శకురాలు. ఈ సినిమా విడుదల ఆలస్యం కావొచ్చని ఇటీవల సోషల్‌మీడియాలో ప్రచారం మొదలైంది. ఈ విషయం మీద నిర్మాతలు స్పష్టతనిచ్చారు. ముందుగా ప్రకటించినట్లుగా వచ్చే ఏడాది మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని తెలిపారు. 1970 దశకం గోవా నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయని, వివిధ భాషల్లో భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె.నారాయణ, యష్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# అతను అలాంటి వాడే..!

తమిళ నటుడు అజ్మల్ అమీర్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇటీవల అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తనపై వచ్చిన ఆరోపణలను అజ్మల్ ఖండించారు. తన కెరీర్‌ను దెబ్బతీసేందుకు రూపొందించిన ఏఐ ఫేక్ వీడియో అని చెప్పుకొచ్చాడు. ఈ వివాదం సద్దుమణుగుతుందనుకుంటున్న సమయంలోనే.. తాజాగా తమిళ నటి నర్విని దేరి అజ్మల్‌పై సంచలన ఆరోపణలు చేసింది. 'అజ్మల్ అలాంటి వ్యక్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు' అంటూ వ్యాఖ్యానించింది. నటి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నటి నర్విని దేరి మాట్లాడుతూ 2018లో చెన్నైలోని ఓ మాల్‌లో అజ్మల్‌ను మొదటిసారి కలిశానని చెప్పింది. ఆ సమయంలో తన సినిమాలో హీరోయిన్ కోసం చూస్తున్నానని చెప్పి తన మొబైల్ నంబర్ తీసుకున్నాడని.. ఆ తర్వాత ఆడిషన్‌కు రమ్మని పిలిచాడని, డెన్మార్క్ వెళ్లాల్సి ఉందని చెప్పినా ఒప్పించి రమ్మన్నాడని తెలిపింది. అక్కడికి వెళ్లాక వాతావరణం అంగీకరించలేని విధంగా అనిపించిందని.. రూమ్‌లో అజ్మల్ మాత్రమే ఉన్నాడని.. మిగతా వాళ్లెవరూ లేరా? అని అడిగితే 'బయటకు వెళ్లిపోయారు' అని చెప్పాడని.. ఆ సమయంలో తనకు ఏదో తప్పు జరగబోతోందని అర్థమైంది అని చెప్పుకొచ్చింది. ఇంకా మాట్లడుతూ.. మాటల సమయంలోనే తన చేయి పట్టుకుని డ్యాన్స్ చేయమని అజ్మల్ అడిగాడని, తాను తిరస్కరించానని పేర్కొంది. మీ ఉద్దేశం నాకు అర్థమైంది.. తాను దాని కోసం ఇక్కడకు రాలేదంటూ చెప్పానని.. ఏమాత్రం వినకుండా తన వెనకాల ఎంతో మంది అమ్మాయిలు పడతారంటూ అహంకారంగా మాట్లాడడని చెప్పుకొచ్చింది.



# ది ప్యారడైజ్‌లో నాయికగా?

'అల్లూరి' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది అస్సామీ సుందరి కయాదు లోహర్. అయితే ఆ సినిమా నిరాశపరడచంతో తమిళ, మలయాళ భాషలపై దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ భామ తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తెలుగులో విశ్వక్‌సేన్‌తో కలిసి 'ఫంకీ' చిత్రంలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ భామ బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. నాని 'ది ప్యారడైజ్' చిత్రంలో ఆమెను కథానాయికగా ఖరారు చేశారని సమాచారం. హైదరాబాద్ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. జడల్ పాత్రలో నాని ఫస్ట్‌లుక్ సినిమాపై అంచనాల్ని పెంచింది. కొంతకాలంగా కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం చివరకు కయాదు లోహర్‌ను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఎట్టకేలకు ఈ భామ తెలుగులో భారీ ఆఫర్‌ను సొంతం చేసుకున్నదని, ఆమె కెరీర్‌కు మంచి బ్రేక్‌నిచ్చే చిత్రమవుతుందని అంటున్నారు. 'ది ప్యారడైజ్' చిత్రం వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# అట్టహాసంగా నారా రోహిత్ – నటి శిరీష వివాహం .. హాజరైన ప్రముఖులు



టాలీవుడ్ హీరో నారా రోహిత్ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గురువారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన నటి శిరీషను వివాహం చేసుకున్నారు. ఈ వేడుక ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. వివాహ వేడుకకు రోహిత్ పెదనాన్న, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, నారా లోకేష్, తోపాటు పలువురు సినీ ,రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. నారా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడు కుమారుడైన రోహిత్, రాజకీయ కుటుంబం నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు. సినిమాలపై ఉన్న ఆసక్తి వల్ల ఆయన న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో శిక్షణ పొందారు. 2009లో విడుదలైన 'బాణం' సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత సోలో, అసుర, రౌడీ ఫెలో, జో అచ్యుతానంద, ప్రతినిధి, అప్పట్లో ఒకడుండేవాడు, ప్రతినిధి 2 వంటి విభిన్న చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. తాజాగా ఆయన నటించిన 'భైరవం', 'సుందరకాండ' సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయవంతమయ్యాయి. నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా రోహిత్ తన ప్రతిభను చాటుకుంటున్నారు. 'ప్రతినిధి 2' సినిమాలో హీరోయిన్‌గా నటించిన శిరీషతో రోహిత్‌కు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారి, ఇద్దరి కుటుంబాల అంగీకారంతో గతేడాది ఎంగేజ్‌మెంట్ జరిగింది. అయితే రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు మృతి కారణంగా వివాహం కొంతకాలం వాయిదా పడింది. ఇప్పుడు అన్ని అడ్డంకులు తొలగి, ఇద్దరూ అక్టోబర్ 30 రాత్రి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ వేడుకలో చంద్రబాబు నాయుడు – భువనేశ్వరి దంపతులు పెద్దలుగా వ్యవహరించారు. శిరీష స్వస్థలం రెంటచింతల . ఆమె తల్లిదండ్రులకు నాలుగో సంతానంగా జన్మించిన శిరీష చిన్నప్పటి నుంచే ప్రతిభావంతురాలు. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య పూర్తిచేసి అక్కడ కొంతకాలం ఉద్యోగం చేశారు. కానీ నటనపై ఉన్న ప్యాషన్ ఆమెను తిరిగి భారత దేశానికి తీసుకొచ్చింది. హైదరాబాద్‌లో తన అక్క ప్రియాంక వద్ద ఉండి సినిమాల్లో అవకాశాలు వెతికే క్రమంలో 'ప్రతినిధి 2' కోసం జరిగిన ఆడిషన్‌లో ఎంపికై, అదే సినిమా ఆమె జీవితాన్ని మార్చేసింది.ఇప్పుడు ఆమె నారా కుటుంబం కోడలు కావడంతో సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**